# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# నెహెమ్యా కట్టిన గొప్ప గోడ

**వ్రాసిన వారు**: Edward Hughes
**వివరించిన వారు**: Jonathan Hay
**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.
**దత్తత చేసుకున్న వారు**: Mary-Anne S.

**కథ** 35 **నుండ** 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

**తెలుగు** Telugu

పారశీక రాజైన అర్తహషస్త కాలంలో అతిశక్తివంతమైన పారశీక రాజ్యము ప్రపంచాన్ని పరిపాలించింది. రాజునకు అత్యంత నమ్మకమైన సేవకుడు నెహెమ్యా. రాజు భోజనమును తిని పరీక్షించి రాజు ప్రాణమును కాపాడడం నెహెమ్యా విధి.



1

ఒకరోజు నెహెమ్యా విచారముఖమును కలిగిఉండడం రాజు గమనించాడు. రాజు  నెహెమ్యాతో నీ విచారమునకు కారణమేమిటని అడిగాడు. "రాజు చిరకాలము జీవించును గాక! నా పితరుల సమాధులుండు పట్టణము పాడైపోయి దాని గుమ్మములు అగ్నిచేత కాల్చబడి యుండగా నాకు దుఃఖము కలుగకుండునా అని నెహెమ్యా రాజుతో అన్నాడు.



2


నేను నీకేమిచేయవలెనని నీవుకోరుచున్నావు అని రాజు నెహెమ్యాను అడిగాడు. అప్పుడు నెహెమ్యా రాజుతో "నేను నీ దయను పొందిన యెడల నేను నా దేశమునకు పోయి పాడైన యెరూషలేము పట్టణమును తిరిగి కట్టుటకు నన్నుపంపుము" అని వేడుకున్నాడు. అందుకు రాజైన అర్తహషస్త అంగీకరించి నెహెమ్యా ప్రయాణములో కాపాడబడునట్లు తాకీదులను కూడా ఇచ్చాడు.
3


అంతేగాక పట్టణమును తిరిగి నిర్మించుటకు అవసరమైన దూలములు మ్రానులను నెహెమ్యాకు ఇవ్వవలసిందిగా రాజు తన అడవులను కాయు ఆసాపుకు ఆజ్ఞ ఇచ్చాడు.
4


నెహెమ్యా యెరూషలేముకు వచ్చినప్పుడు అక్కడఉన్న వారితో "మనకు గొప్ప శ్రమ కలిగియున్నది, పట్టణము కాల్చబడి దాని పునాదులు పాడైపోయినవి, మనము పట్టణమును మరలా తిరిగికట్టుదము" రండి అని అన్నాడు. రాజైన అర్తహషస్త ఏ విధముగా తనకు సహాయంచేసింది, దేవుని కరుణాహస్తము తనతో ఎలా ఉన్నదీ నెహెమ్యా వారికి తెలియజేసాడు.
5


నెహెమ్యా యొక్క మాటలు వారిని పనిచేయుటకు పురికొల్పిఉంటాయి. వారందరూ నెహెమ్యా మాటకు అంగీకరించి పట్టణమును తిరిగి కట్టుటకు పూనుకొన్నారు.
6


యూదులు కాని సన్బల్లటు, టోబీయా, గెషోము అను ముగ్గురు పనికిమాలిన వారు పట్టణమును తిరిగి కట్టుటకు ఒప్పుకొనక నెహెమ్యాను భయపెట్టుటకు ప్రయత్నించిరి.
7


పని జరుగుచుండగా సన్బల్లటు, టోబీయాలు కోపముతో మీరుకట్టిన గోడపై "ఒక నక్క ఎగిరిన యెడల ఆగోడ పడిపోవును" అని యూదులను ఎగతాళి చేశారు. అందుకు నెహెమ్యా వారికి ఎలాంటి సమాధానమును ఇవ్వక దేవునికి ప్రార్థన చేశాడు.
8

ఎగతాళి చేయుట వలన ప్రయోజనమేమియు కలుగలేదని సన్బల్లటు, టోబీయాలు గ్రహించి యెరూషలేము మీదికి యుద్ధమునకు వచ్చి పనిని ఆటంకపరచుటకు చూడగా నెహెమ్యా దేవునికి ప్రార్ధన చేసి వారిని ఎదుర్కొనుటకు కావలి వారిని రాత్రింబగళ్ళు కాపలా ఉంచాడు.



9

యూదులు చాలా ప్రయాసతో పనిచేయుచున్నందున వారు అలసిపోయారు. కొందరు తాము పనిచేయుచుండగా శత్రువులు వచ్చి చంపుదురేమోయని భయపడ్డారు. అయినను నెహెమ్యా పట్టువిడువక మన దేవుడు శత్రువులకంటే శక్తిమంతుడు అని చెప్పివారిని బలపరచి కాపలా వారిని నియమించి పనిని కొనసాగించాడు.



10

నాయకుడిగా నెహెమ్యా గొప్ప మాదిరి చూపించాడు. అర్తహషస్త తనను యెరూషలేముపై అధిపతిగా నియమించినను ప్రజలనుండి ఆహారమును మరియు ధనమును తీసికొనుటకు అధికారముండినను నెహెమ్యా అలాగు చేయలేదు.



11

అతడు ప్రజలందరితో కలిసి పట్టణమును కట్టు పనిలో ప్రయాస పడ్డాడు. భోజనం కొనుటకు తన సొంత ధనమును వినియోగించాడు.



12

గోడలు కట్టు పని పూర్తయింది. కేవలం పట్టణ గుమ్మమునకు తలుపులు బిగించడం మాత్రమే మిగిలింది. ఈ సంగతులను వినినప్పుడు సన్బల్లటు, టోబీయా, గెషోములు నెహెమ్యాకు హాని చేయుటకు ఆలోచించారు.



13

ఓనో అను మైదానమందున్న గ్రామములలో ఒక దాని దగ్గర కలిసికొందము రమ్ము అని వారు నెహెమ్యాకు వర్తమానము పంపారు. వారు తనకు హాని తలపెట్టుటకే వర్తమానము పంపారని నెహెమ్యా తెలిసికొని నేను చేయుచున్న పనిని విడిచి నేను మీ యొద్దకు రాలేను అని సమాధానమిచ్చాడు.




14













నెహెమ్యా కట్టిన గొప్ప గోడ

ఈ కథను మనము బైబిలులో

నెహెమ్యా

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన
యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను
భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు
మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన
దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి
నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త
జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా
జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!